Downloaded From : https://cbseportal.com/papers

**తెలుగు (ద్వితీయ భాష)**
**TELUGU**
**(code :007)**

**Time:3:Hrs**
**CLASS :X** Marks:80

---

విభాగము-'ఎ' **(Section-A)**

**I. కింది గద్యాంశాలను చదివి,ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి రాయండి.** **5×2=10**

**A)** గతంలో 'భరతవర్షం' లేదా 'హిందూస్తాన్'గా ప్రసిద్ధికెక్కిన భారతదేశ చరిత్రను పరిశీలిస్తే అది ఒక భౌగోళిక సాంస్కృతిక ఖండంగా అనేక సంవత్సరాలు ఉండేదని తెలుస్తుంది.కానీ ఒకే రాజకీయ వ్యవస్థగా అశోకుడు,గుప్తులు,హర్షవర్ధనుడు,అక్బరు,ఇటీవల కాలంలో భారతదేశంలో ఆంగ్ల సామ్రాజ్యంలో భాగంగా మాత్రమే దాన్ని చూడగలుగుతున్నాం. చాలా కాలం పాటు ఈ దేశాన్ని ఎంతో మంది రాజులు పాలించారు. వారి రాజ్యం కొన్నిసార్లు పరిమితంగానూ ఉండేది. రాజకీయంగా ఏకీకృతమైన భారతదేశం బ్రిటీషువారి పాలనా ఫలితంగా ఏర్పడింది. భారత్,పాకిస్తాన్ దేశాలు విడిపోవడానికి ముందే శ్రీలంక,బర్మా దేశాలు తమ ప్రత్యేక ప్రతిపత్తిని సంపాదించుకున్నాయి. 1947లో భారతదేశం స్వతంత్ర దేశంగా ఆవిర్భవించేనాటికి,అప్పటికి రక్తపాతమైన అంతరంగిక యుద్ధంలో మునిగి తేలుతున్న చైనా తర్వాత,భారతదేశం రెండవ అత్యధిక జనాభా గల దేశం.

వస్త్రపరిశ్రమ,లోహసామగ్రి,రత్నాలు,వజ్రాలకు,కేంద్రంగా విలసిల్లిన భారతదేశం పారిశ్రామిక విప్లవం నాటికి బ్రిటిషువారు పాలనలో క్రమబద్ధంగా ముక్కలు చెక్కలయ్యింది. బ్రిటిషువారి కర్మాగారాల్లో తయారైన ఉత్పత్తులకు భారతదేశం ఒక బలవంతపు మార్కెట్‌గా మారిపోయింది. భారతదేశంలో విస్తారంగా దొరికే ముడిసరుకుపై బ్రిటన్‌కు గుత్తాధిపత్యం అభించింది. ఈ విధంగా భారతదేశం నుంచి బ్రిటన్‌కు పెద్ద ఎత్తున వనరులు తరలింపు,తత్ఫలితంగా భారతదేశం బీద దేశం కావడం జరిగాయి. భారతదేశంలో అప్పటి వరకూ ఉన్న సాంప్రదాయిక విద్య,వైద్య వ్యవస్థలు నాశనమయ్యాయి.

బ్రిటన్ సంపర్కం వల్ల భారత దేశానికి ఎలాంటి ప్రయోజనం కలగలేదని మనం ఒక నిర్ణయానికి రావడం తప్పు. చాలా మంది భారతీయులకు, ముఖ్యంగా యువకులకు, 19వ శతాబ్దం మధ్యకాలంలో బ్రిటిషువారు థగ్గులను అణచివేయడానికి తీసుకున్న కఠినమైన చర్యలను గురించి ఏమీ తెలియదు. థగ్గులు భారత దేశమంతా వ్యాపించిన వ్యవస్థీకృతమైన నేరస్థుల ముఠా. వీరు బలహీనమైన ప్రజలను దోచుకునే ఉద్దేశ్యంతో దేశమంతటా తిరుగుతూ అమాయకులైన ప్రజలను, ముఖ్యంగా వ్యాపారులను,బాటసారులను చంపేవారు. థగ్గులను తుదముట్టించిన మేజర్ విలియం స్లీమన్ అనే ఆంగ్లేయునికి అతని సహచరులకు భారతదేశం ఎంతో ఋణపడి ఉంది. ఈనాడు భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో చెలరేగుతున్న తిరుగుబాట్లను చూస్తే భారత దేశం మళ్ళీ థగ్గుల కాలం నాటి దుస్థితికి దిగజారుతుందేమోనన్న సందేహం కల్గుతుంది.





Downloaded From : https://cbseportal.com/papers

అమాయకులైన ప్రజలు బలవంతపు వసూళ్ళు, అపహరణ మొదలైన ఆపదల భయంలేకుండా తమ జీవితాలను గడుపుకుంటూ తమ జీవనోపాధులను శాంతియుతంగా కొనసాగించడానికి వీలుగా చట్టాన్ని అమలు చేసే వ్యవస్థ బలపడాలని మనం కోరుకోవాలి.అందుకు చేయగలిగిందంతా చేయాలి.

రెవెన్యూ వ్యవస్థ, శాంతి భద్రతలు, న్యాయ వ్యవస్థ, భూములు భవనాల మీద ఆస్తిహక్కు మొదలైన విషయాల్లో మనం బ్రిటిషువారికి ఋణపడి ఉన్నాము. వారు మౌర్య, గుప్త సామ్రాజ్యాల కాలంనాటి సంప్రదాయాలను, మొఘల్ సామ్రాజ్య కాలంనాటి పాలనా వ్యవస్థను అనుసరించాలి. మహారాజులు,నవాబులు చేత పరిపాలించబడుతున్న మైసూరు,హైదరాబాదులాంటి సంస్థానాలు కూడా బ్రిటిషు పాలిత ప్రాంతాల్లోని పాలనా వాధానాన్ని అనుసరించాయి.

ప్రశ్నలు:

**i)** ఏకీకృత భారతదేశం ఎవరి పాలనా ఫలితంగా ఏర్పడింది?

**A)** డచ్చి **B)** బ్రిటిష్ **C)** ఫ్రెంచి **D)** యూరోప్

**ii)** థగ్గులను తుదముట్టించింది ఎవరు?

**A )** మేజర్ విలియం స్లీమర్ **B )** మేజర్ డైయ్యర్

**C )** మేజర్ జేమ్స్ **D )** మేజర్ హ్యూమర్

**iii)** భరత వర్షం అని దేనిని అంటారు?

**A )** చైనా **B )** పాకిస్థాన్ **C )** భరతదేశం **D )** బెర్లిన్

**iv)** 1947 నాటికి అత్యధిక జనాభా గల దేశం ఏది?

**A )** రష్యా **B )** ఇండియా **C )** అమెరికా **D )** చైనా

**v)** థగ్గులు అనగా?


**A )** వ్యవస్థలో నేరం చేయనివారి ముఠా **B )** వ్యవస్థీకృత నేరస్తుల ముఠా

**C )** సంఘసంస్కర్తల ముఠా **D )** శ్రామికుల ముఠా

లేదా **(OR)**

**B)** కొంత మంది యువకులు వారిలోని లోతైన అసంతృప్తి కారణంగా ఏ మాత్రం ప్రయోజనం లేని విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్నారు. జరుగుతున్న సంఘటనలను విశాల దృష్టితో విస్తృతమైన పరిధిలో పరిశీలిస్తే జరిగిన ఒకొక్క విధ్వంసకర చర్యా అర్థం లేనిదిగా అనిపిస్తుంది. మరొక వైపు అప్పటి మన నాయకుల్లో కొందరి రాజకీయాలు కూడా ఎంతో బలహీనంగా ఉండేవంటే, అవి ఏమాత్రం ఫలితాలను ఇవ్వలేకపోయాయి. కాబట్టి ఈ రెండింటి మధ్యా మనం చెయ్యగలిగిందేమిటో మనకు తెలియలేదు. ఆ రోజుల్లో భారతీయ ప్రజా జీవనంలోని కొందరు నాయకులు ప్రతిపాదించిన అవమానకరమైన మార్గాలను అనుసరించడం ఒక రకంగా మనల్ని మనం గౌరవించుకోవడమే అయ్యింది. మరొకవైపు విధ్వంసకర విధానాలను అవలంభించడం పూర్తిగా





Downloaded From : https://cbseportal.com/papers

అనుచితం. వ్యర్థం కూడా. ఎందుకంటే అది స్వతహాగా తప్పుడు మార్గం కావడం మాత్రమే కాకుండా దానివల్ల ఏ రకమైన ప్రయోజనాలనూ పొందలేకపోయాం.

అటువంటి సమయంలో గాంధీజీ తెరపైకి వచ్చారు. మనకు రాజకీయంగా చర్యను మార్గంగా ప్రతిపాదించారు. అది ఒక అసాధారణ మార్గం ఒక వినూత్నమైన మార్గం. ఆయన చెప్పిన మాటల్లో సారాంశపరంగా క్రొత్తదనం లేదు. అంతకు పూర్వం మహాపురుషులెందరో చెప్పిన విషయాలే అవి. కాని గాంధీజ విషయంలో ఒక తేడా లేదా వ్యత్యాసముంది.అదేమిటంటే గాంధీజ వారి బోధనలను సామూహిక రాజకీయ చర్యకు వర్తింపజేసారు. వ్యక్తి తన వ్యక్తిగత జీవితంలో నిర్వర్తించవలసినదిగా బోధింపబడిన ఒక అంశాన్ని హఠాత్తుగా, ఉన్నట్లుండి ఒక సామూహిక చర్యకు వర్తించడానికి పూనుకోవడం జరిగింది. ఆ సామూహిక చర్య కూడా విశాల ప్రజానీకం ఉన్న దేశంలో - ఆ ప్రజలు కూడా విద్యపరంగా చూస్తే నిరక్షరాస్యులు,ఏ మాత్రం శిక్షణ లేని వారు. పూర్తిగా భయభ్రాంతులకు లోనైనవారు. ఆ ప్రజలు భయంతో పీడింపబడినవారు. తమకు ఎదురైన ప్రతి ఒక్కరి చేతా తిరస్కారానికి గురైనవారు. శృంఖలా బద్ధులైనవారు. ఆ ఎదురైనవారు ఒక ప్రభుత్వ సంస్థకావచ్చు లేదా వడ్డీ వ్యాపారి కావచ్చు. సంస్థ ఏదైనా,ఆ ప్రజలు చెడు అనుభవాలనే ఎదుర్కొన్నారు. ఎంతో కాలంగా వాళ్ళు సహిస్తూ వచ్చిన భీకరమైన భారం నుండి వారికి ఏనాడూ విముక్తి లభించలేదు.

సరిగ్గా ఆ సమయంలో గాంధీజీ తెరపైకి వచ్చారు. బయటపడే మార్గం స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకునే మార్గం ఒకటుందని ప్రబోధించారు.

ప్రశ్నలు:

**i)** కొంతమంది యువకులు దేని కారణంగా విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్నారు?

**A)** ఎక్కువ సంతృప్తి

**B)** లోతైన అసంతృప్తి

**C)** ఎక్కువ సంపద కలిగి ఉండడం

**D)** విలాసవంతమైన జీవన విధానం కలిగి ఉండడం

**ii)** దేనిని అవలంబించడం పూర్తిగా అనుచితం?

**A)** విధ్వంసకర విధానాలు **B)** సామరస్య వాధానాలు

**C)** సంఘ పరిరక్షణా విధానాలు **D)** సామాజిక మార్పు

**iii)** గాంధీజీ తన బోధనలను దేనికి వర్తింపజేశారు?

**A)** సామూహిక రాజకీయ చర్య **B)** అసామాన్య రాజకీయ చర్య

**C)** సాంఘీక చర్య **D)** ఆర్థిక చర్య

**iv)** స్వాతంత్ర్యం సముపార్జించుకునే మార్గం ఒకటుంటుందని ప్రబోధించిన వారు ఎవరు?

**A )** నెహ్రూ **B)** వల్లబాయ్ పటేల్

**C)** గాంధీజి **D)** బిపిన్ చంద్రపాల్



Download FREE CBSE E-BOOKS FREE! CLICK HERE

Downloaded From : https://cbseportal.com/papers

v) అప్పటి నాయకులలో కొందరి రాజకీయాలు ఎలా ఉండేవి?

A ) బలహీనంగా B) బలంగా C) హీనంగా D) గౌరవప్రదంగా

విభాగము- 'బి' (Section-B)

2. కింద విషయాన్ని వివరిస్తూ మిత్రుడుకి లేఖ రాయండి. **1×5= 5**

కోనసీమ జిల్లా ముమ్మిడివరంకి చెందిన దినకర్ ముంబైలో ఉన్న తన మిత్రుడు నవదీప్‌కు జీవకారుణ్యం ప్రాధాన్యతను వివరిస్తునట్లుగా లేఖ రాయుము.

లేదా **(OR)**

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ, ఋణమాఫీ చేయవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ రాయండి.

3. కింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసం రాయండి. 1×8= 8

**i)** నేటి రాజకీయాలు యువతపాత్ర **ii)** పండుగలు ప్రాముఖ్యత

**iii)** జనాభా సమస్య **iv)** సాంకేతిక విద్య ఆవశ్యకత

విభాగము- 'సి' (Section-C)

4. **సంధులకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 4×1= 4**

**i)** కర్మ ధారయము అనగా?

A) నామవాచకముతో కూడినది B) విశేషణ విశేష్యములతో కూడినది

C) సర్వనామముతో కూడినది D) అవ్యయముతో కూడినది

**ii)** "అవ్విధంబు" - ఇది ఏ సంధి?

A) రుగాగమం B) త్రికసంధి C) ద్విరుక్తటకారం D) గసడదవ

**iii)** ప్రథమ మీది పరుషాలకు ఏవి బహుళంగా అవుతాయి?

A) రుగాగమం B) టుగాగమం C) ద్విరుక్తటకారం D) గసడదవ

**iv)** పేర్వాదులు అనగా?

A) పేద,బీద,జవ B) పేరు,చిగురు,తలిరు C) కురు,పేద D)చిరు,కడు

**v)** ద్విరుక్తటకారము అనగా ఏమి?

A) ట కారం వచ్చుట B) ట కారం రాదు

C) ట కారం రెండు సార్లు పలకడం D) ద్విరుక్తం యొక్క పరరూపం



Download FREE CBSE E-BOOKS FREE! CLICK HERE

Downloaded From : https://cbseportal.com/papers

5. ఛందస్సుకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 4×1= 4

దానముఁజేయనేరని యధార్మికు సంపదలుండి యుండినన్

i) పై పద్యపాదం ఏ వృత్తానికి చెందినది?

**A**) మత్తేభం **B**) శార్దూలం **C**) చంపక మాల **D**) ఉత్పలమాల

**ii)** **పై పద్యపాదంలో గల గణాలు ఏవి?**

**A**) భ, ర, న, భ, భ, ర, వ **B**) న, జ, భ, జ, జ, జ, ర

**C**) మ, స, జ, స, త, త, గ **D**) స, భ, ర, న, మ, య,వ

**iii)** **పై పద్యపాదంలో యతి మైత్రి ఎన్నో అక్షరం?**

**A**) 14వ అక్షరం **B**) 13వ అక్షరం **C**) 11వ అక్షరం **D**) 10వ అక్షరం

**iv)** **పై పద్యపాదంలోని అక్షరాలెన్ని?**

**A**) 19 అక్షరాలు **B**) 21 అక్షరాలు **C**) 18 అక్షరాలు **D**) 20 అక్షరాలు

**v)** పై పాదంలో మూడక్షరాల గణాలు ఎన్ని

**A**) 5 **B**) 6 **C**) 8 **D**) 7

6. కింది వానిలో రెండు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **2×1= 2**

**i)** ధనుర్బాణాలు పాణియందు కలవాడు - సమాస పదం ఏది?

**A**) ధనువుపాణి **B**) ధనుర్బాణపాణి **C**) ధేనువుపాణి **D**) ధనునాభుడు

**ii)** అర్ఘ్యపాద్యములు - ఏ సమాసం

**A**) బహువ్రీహి **B**) రూపకం **C**) ద్విగు సమాసం **D**) ద్వంద్వ సమాసం

**iii)** ఉపమేయము పూర్వపదముగాను, ఉపమానము ఉత్తర పదముగాను ఉండి,ఉపమాన ఉపమేయములకు అభేదము చెప్పినచో దానిని- అది ఏ సమాసం

**A**) బహువ్రీహి **B**) రూపకం **C**) ద్విగు సమాసం **D**) ద్వంద్వ సమాసం

**7.** కింది వానిలో రెండు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **2×1= 2**

**i)** ఉపమాన ఉపమేయములకు సాదృశ్యమును మనోహరంగా వర్ణించి చెప్పినచో - అది ఏ అలంకారం?

**A** ) క్రమాలంకారం **B**) అతిశయోక్తి అలంకారం

**C**) అర్థాంతరన్యాసాలంకారం **D**) ఉపమాలంకారం

**ii)** పోగాలము దాపురించినవారు అరుంధతీ నక్షత్రాన్ని, మిత్రవాక్యాన్ని,దీపనిర్వాణగంధాన్ని,కనరు,వినరు,మూర్కొనరు.- ఇందు గల అలంకారం?

**A**) క్రమాలంకారం **B**) అర్థాంతరన్యాసాలంకారం

**C**) అతిశయోక్తి అలంకారం **D**) ఉపమాలంకారం





Downloaded From : https://cbseportal.com/papers

**iii))** గొప్పవారితో ఉన్న సామాన్యులనూ గౌరవిస్తారు
పూలతో పాటు దారాన్ని గూడా సిగనెక్కిస్తారు - దీనిలోని అలంకారాన్ని గుర్తించండి.

A) క్రమాలంకారం B) అర్థాంతరన్యాసాలంకారం
C) అతిశయోక్తి అలంకారం D) ఉపమాలంకారం

**8. కింది జాతీయాలకు చెందిన ప్రశ్నలలో నాలుగు ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించండి. 4×1=4**

**i)** స్వస్తివాచకం

A) ప్రారంభించడం B) ప్రాభవించడం
C) విరమించడం D) ప్రవేశించడం

**ii)** కారాలు మిరియాలు నూరడం

A) మిక్కిలి సంతోషానికి లోను కావడం B) కారాలు మిరియాలు నమలడం
C) విపరీతమైన భయానికి లోను కావడం D) మిక్కిలి కోపావేశాలను కలిగి ఉండడం

**iii)** కయ్యానికి కాలు దువ్వుట

A) కావ్యరచనకు తయారగుట B) తగాదాకు తయారగుట
C) స్నేహానికి తయారగుట D) పెళ్ళికి తయారగుట

**iv)** పగటికల

A) జరగని పని B) జరిగే పని C) జరుగుతున్న పని D) చెయ్యని పని

**v)** గుండె గుభేలనడం

A) విపరీతమైన సంతోషానికి లోను కావడం B) గుండె ఆగిపోవడం
C) విపరీతమైన భయానికి లోను కావడం D) గుండె మండడం

**9. కింది సామెతలకు చెందిన ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించండి. 2×1= 2**

**i)** ఒక వ్యక్తితో మాట్లాడేటప్పుడు అతని మాటలను బట్టి మనోభావాన్ని అర్థం చేసుకునే సందర్భం.

A) చల్లకొచ్చి ముంత దాచినట్లు
B) గుడ్డివానికి దీపం చూపించినట్లు
C) ఆవులిస్తే పేగులు లెక్కపెట్టడం
D) ఆదిలోనే హంసపాదు

**ii)** గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు

A) తప్పు చేయనివాడు భయపడడు
B) తప్పు చేసినవాడు భయపడుతుంటాడు
C) తప్పు చేసిన వాడు సంతోషపడతాడు
D) తప్పు చెయ్యాలనిపిస్తే చేస్తాడు



Download FREE CBSE E-BOOKS FREE! CLICK HERE

Downloaded From : https://cbseportal.com/papers

**iii)** మనం మాట్లాడే తీరు బాగుంటే అందరూ మనతో చక్కగా ఉంటారు.

A) తీగ లాగితే డొంకంతా కదిలిందట

B) నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది

C) మంత్రాలకు చింతకాయలు రావు

D) ఎంత చెట్టుకు అంతగాలి

**10. కింది పదాలకు సరైన పర్యాయ పదాలు రెండు ఎన్నుకొని రాయండి. 2×1= 2**

**i)** కూర్మము

A) తాబేలు, మంథరము B) కూర్మము,కర్మాగారము

C) మంథరము,మందము D) కమఠము,కంఠము

**ii)** గ్రామం

A) నగరము,పట్టణము B) నగరం,నగారా C) ఊరు,పల్లె D) పట్టణం,బాట

**iii)** పరివ్రాజకుడు

A) భిక్షువు,యతి B) జడధారి,సన్యాసి C) సన్యాసి,సమవర్తి D) అ మరియు ఆ

## విభాగము- 'డి' (Section-D)

**11. కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1×2= 2**

i) మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా ? ఎందుకు ?

ii) "కాలం చాలా విలువైంది" ఎందుకు?

**12. కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. 1×4= 4**

**i)** వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న సంబంధం ఎలాంటిది ?వారి మధ్య సంబంధాన్ని, అనురాగాన్ని మీ సొంతమాటల్లో వివరించండి.

ii) "పల్లెటూర్లు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీన్ని సమర్థిస్తూ రాయండి.

**13. కింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. 2×3= 6**

i) అర్థపరిహీనునకు నిరంతరము ఖేదము సంభవించును.

ii) ఊహలకూ,ఆలోచనలకూ లేని పరిమితులు పనిలో ఉన్నాయి.

iii) కొత్త పరిచయాలు కలిగే కొద్ది పాతపరిచయాలు అడుగునపడిపోతూ ఉంటాయి.

iv) మీరెక్కడున్నా,నేనెక్కడున్నా తమ పాదాలకు ప్రణమిల్లే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తాను.



Download FREE CBSE E-BOOKS FREE! CLICK HERE

Downloaded From : https://cbseportal.com/papers

**14. కింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్ధము రాయండి.** **1×7= 7**

**i)** ఆకంఠంబుగ నిప్పుడ మాధుకర భిక్షన్నంబు భక్షింఁపగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే ? లెస్స ! శాంతుండవే !
నీ కంటెన్ మతిహీనులే కటకటా ! నీవార ముష్టింపచుల్
శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్ !

ii) తనదేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్
తనదేహాత్మల నెత్తఱంగున సదాతానట్లు ప్రేమించి, త
ద్ఘనతా వ్యాప్తికి సాధనంబులగు సత్యార్యమ్ములన్ జేయగా
అనువౌబుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా ! భక్త చింతామణీ !

**15. కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి.** 1×4= 4

i) "శివాజీ ఆదర్శం"లోని గొప్పతనాన్ని సొంతమాటల్లో రాయండి.

ii) మాణిక్యవీణ కవిత్వసారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

**16. కింది వానిలో రెండింటికి సందర్భసహిత వాక్యాలు రాయండి.** 2×3= 6

i) ఝరీతరంగఘట లెల్లెడల నుప్పరంబు లెగసి

ii) తప్పటడుగులుమాని తాండవం చేసిననాడు అంతే శుభ దినం.

iii) మూడు తరములు వెడల వలయుఁబంచ జనులకుఁగాశీకాపట్టణమున

iv నీ యెడ దొసంగుల్లేమి భావించితిన్.

**17. కింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానం రాయండి** 2×4= 8

i) రామలక్ష్మణులు విశ్వామిత్ర యాగాన్ని రక్షించిన వృత్తాంతాన్ని తెలపండి.

ii) హనుమంతుడు లంకలో ప్రవేశించి సీతను చూసి మాట్లాడిన విధానాన్ని వివరించండి.

iii) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

iv) రావణుని చంపి శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పాలించిన విధానాన్ని తెలపండి.

****



Download FREE CBSE E-BOOKS FREE! CLICK HERE